కమ్యూనిటీ హాల్ నిర్మాణం హర్షించదగ్గ విషయం

కమ్యూనిటీహాల్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్, కమిటీ సభ్యులు

ఫతేనగర్, డిసెంబర్ 26 (ఆంధ్రప్రభ) : పేద ప్రజల పెళ్లిళ్ల కోసం కమ్యూనిటీహాల్ నిర్మించడం హర్షించదగ్గ విషయమని కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ఫతేనగర్ డివిజన్ గౌతమ్‌నగర్‌లో అల్ అన్సారి సొసైటీ ఆధ్వర్యంలో 210 గజాలలో వారి సొంత స్థలంలో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీహాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపయోగపడేవిధంగా కమ్యూనిటీహాల్స్ నిర్మించడం అభినందనీయమన్నారు. కమిటీ నిర్మాణానికి తనవంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీర్ సలాఉద్దీన్, అధ్యక్షులు ఎండి.గౌస్, ఉపాధ్యక్షు లు యూసఫ్, ఖలీల్, నిస్సార్, అహ్మద్, ముజీబ్, అక్రం తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీలో సీనియర్ జర్నలిస్టు శివరామ్ ఐదవ వర్ధంతి

శివరామ్ వర్ధంతి కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబర్ 26 (ఆంధ్రప్రభ) : సీనియర్ జర్నలిస్ట్ శివరామ్ ఐదవ వర్ధంతి సందర్భంగా శివరామ్ మిత్ర మండలి వారి ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మయూరి లేఅవుట్ ఆశ్రయ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో అనాధ పిల్లల వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివరామ్ మిత్రమండలి మిత్రబృందం మాట్లాడుతూ మా మిత్రుడు సీనియర్ జర్నలిస్టు శివరామ్ అకాల మరణం పొంది మా మధ్య లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. వేదిక్, వంశీకృష్ణ, శ్రీనివాస్, కరుణాకర్, రమేష్, ఆదినారాయణ, వెంకట్రా వు, సుధాకర్, రాజాచౌదరి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నరేందర్

ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరేందర్‌తో పాటు కమిటీ సభ్యులు

బాలానగర్, డిసెంబర్ 26 (ఆంధ్రప్రభ) : బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఆకుల నరేందర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. పంజా రాంచందర్‌ముదిరాజ్, మురళీ ముదిరాజ్‌లతో పోటీ పడి ఆకుల నరేందర్ ముదిరాజ్ విజయం సాధించారు. కాగా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాలింగ్ రాము ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా రాజు, కోశాధికారిగా విజేందర్‌కుమార్‌లు నియమితులయ్యారు. అదేవిధంగా మహిళా ముదిరాజ్ అధ్యక్షురాలిగా స్వాతి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తులసి, ప్రధాన కార్యదర్శిగా సోని నియమితులయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఐక్యత సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. అందరినీ కలుపుకుంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

వేం నరేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబర్ 26 (ఆంధ్రప్రభ) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రేవంత్‌రెడ్డి సైన్యం వ్యవస్థాపక అధ్యక్షులు పిఆర్.నాయుడు ఆధ్వర్యంలో రమ్యగ్రౌండ్ వద్ద ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్‌కట్ చేశారు. అనంతరం వేం నరేంద్రరెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నళినికాంత్, మణిగౌడ్, లడ్డు, సాయి, రంగస్వామి, భార్గవ్, శివ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వేం నరేంద్రకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పీఆర్.నాయుడు తదితరులు

వంగవీటి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ మందడి

రంగా వర్ధంతిలో ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు

వంగవీటి మోహనరంగాకు ఘన నివాళులు

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం కూకట్‌పల్లిలో ఘనంగా నిర్వహించారు.

కూకట్‌పల్లి జోన్, డిసెంబర్ 26 (ఆంధ్రప్రభ) :

నివాళులర్పించిన ఎమ్మెల్యే కృష్ణారావు...

వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్, కార్పొరేటర్ శిరీషబాబురావు, నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్‌అరోరా, రంగమోహన్, భరత్‌కుమార్, పులి మురళి, బాలాజీ, నాగేశ్వరరావు, పాపారావు, పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే మైనంపల్లి...

వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా కేపీహెచ్‌బీకాలనీలో వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద కాపు సంఘం నాయకులతో కలిసి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఘనంగా నివాళులర్పించారు. హనుమంతరావుతో పాటు నాయకులు కొప్పిశెటి దినేష్‌కుమార్, కపిల్‌రాజ్, మిర్యాల రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

కేపీ హెచ్‌బీ బస్టాండ్‌లో...

కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పేద బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా అని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. గురువారం మోహనరంగా వర్ధంతి సందర్భంగా కేపీహెచ్‌బీకాలనీ బస్టాండ్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివచౌదరి, బచ్చు మల్లి, భరత్, ఎల్.రాజా, ప్రవీణ్, ఫణీంద్రకుమార్, నలినీకాంత్ పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీలో...

ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో వంగవీటి రంగా విగ్రహానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి కూకట్‌పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ప్రేమకుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, భాస్కర్, శంకర్, పోశెట్టిగౌడ్, సత్యనారాయణ, మధు, దొరబాబు, రాంబాబు, చక్రవర్తి, ప్రసాద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టెంపుల్ బస్టాప్‌లో...

కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ తరపున టెంపుల్ బస్టాప్ వద్ద రంగా విగ్రహానికి టీపీసీసీ కార్యదర్శి, కోఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భరత్, రంగారావు, రంగా మోహన్, శంకర్, పిఆర్ .నాయు డు, మణిగౌడ్, లడ్డు, సాయి, భార్గవ్, శివ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగింత

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబర్ 26 (ఆంధ్రప్రభ) : జేఎన్‌టీయూహెచ్ మెట్రోస్టేషన్ సమీపంలో మూడేళ్ల చిన్నారి తప్పిపోవడంతో గుర్తించిన పోలీసులు కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఆ పాప వివరాలు చెప్పే పరిస్థితిలో లేకపోవడంతో వివరాలను సేకరించే ప్రయత్నాలు చేశారు. ఎవరికైనా వివరాలు తెలిస్తే వెంటనే కేపీహెచ్‌బీ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కాగా జేఎన్‌టీయూ మెట్రోస్టేషన్ వద్దకు వారి బంధువులతో షాపింగ్‌కు వచ్చి అక్కడ పాప తప్పిపోయినట్లు తెలుసుకున్నారు. నిజాంపేట్‌లోని ఓ హాస్టల్లో పనిచేసే సిబ్బంది కుమార్తెగా గుర్తించిన పోలీసులు తల్లిదండ్రుల వివరాలను తెలుసుకొని వారికి అప్పగించారు.

సీపీఐ ర్యాలీ

ర్యాలీలో సీపీఐ నాయకులు కృష్ణ, మనోచారి తదితరులు

కూకట్‌పల్లి, డిసెంబర్ 26 (ఆంధ్రప్రభ) : భారత కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపక శతాబ్ది సందర్భంగా కూకట్‌పల్లి మండల పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్ నుండి శ్రీశ్రీనగర్ సీపీఐ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీశ్రీనగర్ శాఖ కార్యదర్శి మనోచారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కూకట్‌పల్లి మండల నాయకులు శివప్రసాద్, షణ్ముఖ్‌రావు, కృష్ణ రాములు, దావీద్ రాజుగౌడ్, నారాయణ్, ఉమారాణి, చంద్రమ్మ, రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

అసెట్ రీకన్‌స్ట్రక్షన్ డివిజన్ : 5వ అంతస్తు, శామ్‌సన్ టవర్స్, 402బిల్, సంథెన్‌రోడ్డు, ఎగ్మూర్, చెన్నై-600008, తమిళనాడు, సిఐఎన్ నెం.ఎల్65110ఎంహెచ్1985పిఎల్సి038137

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(6) కు నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 SARFAESI Act క్రింద మెస్సర్స్ బి.ఎల్. కెమికల్స్ (పి) లిమిటెడ్ యొక్క స్థిరాస్తి అమ్మకం.

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ (కెఎంబిఎల్) వారి పేరున దిగువ తెల్పిన సెక్యూరిటీలతో పాటు మెస్సర్స్ బి.ఎల్ కెమికల్స్(పి) లిమిటెడ్ (రుణగ్రహీత) నుండి దీనికి రుణ బకాయిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (ఎస్‌బిహెచ్) అప్పగించారు.

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి SARFAESI Act యొక్క సెక్షన్ 13(2) నిబంధనల క్రింద నోటీసు తేది: 08 మార్చి 2007 జారీ చేయబడినది మరియు సదరు నోటీసు స్వీకరించిన 60 రోజులలోపు అందులో పేర్కొన్న మొత్తాలు తిరిగి చెల్లించవలసినదిగా రుణగ్రహీత మరియు గ్యారంటార్లను కోరడమైనది. సదరు డిమాండ్‌ను పాటించనందున కోరబడిన మొత్తం చెల్లించుటలో విఫలమైనందున మరియు కెఎంబిఎల్ వారికి ఎస్‌బిహెచ్ వారిచే బకాయి అప్పగించబడినందున SARFAESI Act మరియు అందులో పొందుపర్చిన రూల్స్ యొక్క నిబంధనలను పాటించిన పిమ్మట దిగువ వివరించిన విధముగా ఆస్తులు ఏట్ భౌతిక స్వాధీనత చేపట్టినారు. అందులోని రూల్స్‌తో చదవబడే SARFAESI Act యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు ఇ-వేలం ద్వారా సదరు ఆస్తులు విక్రయించుటకు నిర్ణయించినారు.

యావన్మంది ప్రజలు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు గ్యారంటార్లకు ఇందుమూలముగా తెలియజేయునది కెఎంబిఎల్‌నకు తనఖా ఉంచిన దిగువ పేర్కొనబడిన స్థిరాస్తులు భౌతిక స్వాధీనత చేపట్టబడినందున రుణగ్రహీత అనగా మెస్సర్స్ బి.ఎల్ కెమికల్స్ (పి) లిమిటెడ్ మరియు గ్యారంటార్లు అనగా **శ్రీ కె.వి. సత్యనారాయణ, శ్రీమతి కె.భాగ్యలక్ష్మి (తనఖాదారు) మరియు శ్రీ కె.రామకృష్ణల నుండి కెఎంబిఎల్ నకు బకాయి చెల్లింపు లేదా పరిష్కారమయ్యేవరకు 01.11.2024 నుండి త్రైమాసిక మిగులతో తదుపరి వడ్డీ 17.75% వార్షిక చొప్పున 31.10.2024 నాటికి మొత్తం రూ.110,41,62,065/- (నూట పది కోట్ల నలభై ఒక్క లక్షల అరవై రెండు వేల అరవై ఐదు రూపాయలు మాత్రమే) రాబట్టుట కొరకు 30-01-2025న ఉ॥11.00గం॥ల నుండి మ॥12.00గం॥ల వరకు "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "అక్కడ ఏది ఉంటే అలాగే" ప్రాతిపదికన విక్రయించబడును.**

ఇ-వేలం కొరకు ఉంచిన స్థిరాస్తి (హామీగల ఆస్తి) యొక్క వివరణ

తార్నాక, లాలాగూడ గ్రామం, సికింద్రాబాద్ వద్ద ఉన్న విస్తీర్ణం 337.72 చ.గ.లు లేదా 282.33 చ.మీ.లు, సర్వే నెం.167/2లో ప్లాట్ నెం.9 పై మున్సిపల్ నెం.12-13-125 & 126 (పాత నెం.1-263 జెడ్‌పి) కలిగిన రెండు అంతస్తుల భవనం పూర్తిగా మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.10, దక్షిణం: ప్లాట్ నెం.08, తూర్పు: 40' వెడల్పు రోడ్డు మరియు పడమర: పాండ్ మరియు ఖాళీ భూమి.

ఇ-వేలం తేది & సమయం	30.01.2025న ఉ॥11.00గం॥ల నుండి మ॥12.00గం॥ల వరకు
రిజర్వు ధర	₹ 3,00,00,000/- (మూడు కోట్ల రూపాయలు మాత్రమే)
బయానా సొమ్ము ధరావత్తు (ఇఎండి)	₹ 30,00,000/- (ముప్పై లక్షల రూపాయలు మాత్రమే)
బిడ్ సమర్పించుటకు చివరి తేది	28.01.2025
రుణభారాలు	తెలియవు

నియమనిబంధనలు :

1. ఆస్తుల తనిఖీ తేది : 20.01.2025న ఉ॥11.00గం॥ల నుండి మ॥3.00గం॥ల వరకు.
2. వెబ్‌సైట్ https://kotakbank.auctiontiger.net ద్వారా 30.01.2025న ఉ॥11.00గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే వేలం నిర్వహించబడును. వేలం ముగింపు సమయం, ఇ-వేలం యొక్క చివరి ఐదు నిమిషాలలోపు బిడ్ చేయబడిన ప్రతిసారి ఐదు నిమిషాలు పొడిగింపు ఉంటుంది.
3. ఆసక్తిగల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ ఐడి కలిగి ఉండాలి. ఇ-వేలం కు సంబంధించి వివరాల కొరకు ఆసక్తిగల బిడ్డర్లు పూర్తి నియమనిబంధనలు మరియు బిడ్ డాక్యుమెంట్ అప్‌లోడింగ్ కొరకు మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ - (ఆక్షన్ టైగర్) శ్రీ రాంప్రసాద్ శర్మ మొబైల్ నెం.8000023297 - సపోర్ట్‌హెల్ప్‌డెస్క్ నెం.9265562818 / 9265562821/079-68136842/6869 ఇ-మెయిల్ ఐడి support@auctiontiger.net మరియు ramprasad@auctiontiger.netలో సంప్రదించగలరు. బిడ్డర్లు బ్యాంకు అధికారులను 9962041292లో సంప్రదించగలరు. నియమనిబంధనలకు బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనదలచిన బిడ్డర్లు కట్టుబడి ఉండాలి. సదరు వేలం యొక్క నియమనిబంధనలు మరియు బిడ్ డాక్యుమెంట్లు బ్యాంకు యొక్క వెబ్‌సైట్ https://www.kotak.com/en/bank-auctions.html లో కూడా అందుబాటులో కలవు.
4. అమ్మకం నియమనిబంధనలు తేది: 26.12.2024నకు లోబడి ఉంటుంది మరియు బిడ్డర్లు దీనికి కట్టుబడి ఉండాలి.
5. బయానా సొమ్ము ధరావత్తు (ఇఎండి) ఖాతా నెం.8411307138, కోటక్‌మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, ఖాతా ఇ-వేలం, మలాడ్ (ఈస్ట్) శాఖ, ముంబాయి, ఐఎఫ్‌సిసి కోడ్ : కెకెబిబి0000646 లో జమచేయుటకు ఆర్‌బిఐస్/ఎన్‌ఇఎఫ్‌టి/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా 28.01.2025న సా॥5.00గం॥ల వరకు జమచేయగలరు. ఇఎండి వివరాలతో పాటు అన్ని విధాలా పూర్తిచేసిన బిడ్ డాక్యుమెంట్లు ఆన్‌లైన్‌లో సమర్పించాలి. ఇఎండి మొత్తం జమచేయకుండా సమర్పించిన ఏవేని బిడ్ డాక్యుమెంట్లు ఆటోమేటిక్‌గా తిరస్కరించబడును.
6. తగిన విధముగా పూర్తిచేసి మరియు సంతకంచేసిన బిడ్ డాక్యుమెంట్ల యొక్క ప్రతి మరియు నియమనిబంధనల తేది : 26.12.2024 ఇఎండి వివరాలు మరియు పైపేర్కొన్న డాక్యుమెంట్లతో పాటు పోర్టల్ https://kotakbank.auctiontiger.net అధీకృత అధికారికి ఇ-మెయిల్ ఐడి : Vijayan.varadarajan@kotak.com నకు ఇ-మెయిల్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలి.
7. అధీకృత అధికారి ఏవేని బిడ్డు అంగీకరించుట లేదా తిరస్కరించుట లేదా సర్దుబాటు చేయుట/అమ్మకం రద్దు చేయుట/ఏదేని ముందస్తు నోటీసు మరియు ఎటువంటి కారణం లేకుండా అమ్మకం యొక్క ఏవేని నియమనిబంధనలు మార్పు చేయుటకు పూర్తి హక్కులు మరియు విక్షణ కలిగి ఉన్నారు.
8. ఇ-వేలం తేదిలోపు పూర్తిగా బకాయిలు చెల్లించనట్లు అయితే పైన పేర్కొన్న తేది/ప్రదేశం వద్ద వేలం అమ్మకం నిర్వహించుటకు పైన తెల్పిన సదరు రుణగ్రహీత/గ్యారంటార్లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8 (6) క్రింద ఈ ప్రచురణ నోటీసుగా కూడా ఉండగలదు.
9. ఇంగ్లీష్ మరియు తెలుగులో ప్రచురించబడిన నోటీసుల మధ్య ఏవేని వ్యత్యాసం/అస్పష్టత ఉన్న యెడల ఇంగ్లీషులో ప్రచురించబడిన నోటీసు యొక్క అంశాలు మాత్రమే పరిగణలోనికి తీసుకోబడును.

ప్రదేశం : చెన్నై
తేది : 26-12-2024

సం/- అధీకృత అధికారి,
కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్